విశాల భారతి Real Talk
రియల్ టాక్

విశాల భారతి

www.vishalabharati.com
epaper.vishalabharati.com
బుధవారం, హైదరాబాద్
17 డిసెంబర్ 2025

జీవితంలో ఆస్తులు కాదు... ఆశయాలే అసలైన సంపద అని నిరూపించిన వ్యక్తి యెర్రం విజయ్‌కుమార్. క్రమశిక్షణ, నిజాయితీ, కష్టపడే తత్వం ఉంటే శూన్యం నుంచీ శిఖరాలను తాకవచ్చని తన జీవితం ద్వారా చూపిన నాయకుడు. వాసవి గ్రూప్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్‌గా రియల్ ఎస్టేట్ రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించిన యెర్రం విజయ్‌కుమార్ విజయయాత్ర నిజంగా ప్రతి యువతకు స్ఫూర్తిదాయకమే. -హైదరాబాద్, విశాలాభారతి




# గ్రౌండ్ టు స్కైలైన్ వరకు...

## వాసవి గ్రూప్ అధినేత యెర్రం విజయ్‌కుమార్ ప్రేరణాత్మకమైన విజయయాత్ర

## సాధారణ గ్రామీణ స్థాయి నుంచి నగర నిర్మాణ శిల్పిగా ఎదిగిన విజనరీ బిజినెస్ లీడర్



### 450 గజాలతో మొదలైన ప్రయాణం

1994లో ఎలాంటి రియల్ ఎస్టేట్ అనుభవం లేకుండానే, కేవలం 450 గజాల స్థలంతో వాసవి గ్రూప్‌కు శ్రీకారం చుట్టారు. అది కూడా సులభమైన ప్రయాణం కాదు. ఒక చిన్న అపార్ట్‌మెంట్ నిర్మాణానికి అవసరమైన సిమెంట్ నుంచి కూలీల వరకు అన్నింటినీ ఆయనే స్వయంగా చూసుకునేవారు. టెనెంట్లను వెతికి, వారికి తానే భరోసా ఇచ్చేవారు. ప్రతి పనిలో స్వయంగా పాల్గొంటూ నేర్చుకుంటూ ముందుకు సాగారు. మూడు దశాబ్దాల్లో అగ్రగామి సంస్థగా ఉన్నత స్థాయికి తీసుకువచ్చారు. నిరంతర కృషి ఫలితంగా వాసవి గ్రూప్ నేడు హైదరాబాద్లోనే విశ్వసనీయత కలిగిన రియల్ ఎస్టేట్ బ్రాండ్‌గా నిలిచింది. ఇప్పటివరకు 30 రెసిడెన్షియల్, 17 కమర్షియల్ ప్రాజెక్టులను పూర్తి చేసి, 25 వేలకుపైగా కుటుంబాలకు సొంతింటి ఆనందాన్ని అందించింది. ప్రతి ప్రాజెక్ట్‌లో నాణ్యత, సమయపాలన, పారదర్శకతనే ప్రధానంగా పాటించడం వాసవి ప్రత్యేకతగా నిలిచింది.

### నమ్మకమే అసలైన మూలధనం...

"రియల్ ఎస్టేట్‌లో ఎదగాలంటే ట్రస్ట్ అనే పునాది బలంగా ఉండాలన్నది" విజయ్‌కుమార్ గారి నమ్మకం. వేల ఇళ్లు నిర్మించినా, తనను కలవాలనుకునే ప్రతి వ్యక్తిని వ్యక్తిగతంగా కలిసే ప్రయత్నం చేయడం ఆయన ప్రత్యేకత. మాట నిలబెట్టుకోవడం, సమయానికి డెలివరీ చేయడం ద్వారా కస్టమర్ల నమ్మకాన్ని సంపాదించారు. అదే వాసవి గ్రూప్ ఎదుగుదలకు అసలైన మూలధనంగా మారింది.

### కుగ్రామం నుంచి ఉన్నత ఆశయంతో...

1965లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆకునూర్ గ్రామంలో సాధారణ కుటుంబంలో జన్మించిన విజయ్‌కుమార్ వారసత్వ ఆస్తులు లేవు. తల్లిదండ్రులు ఇచ్చిన విలువలతోనే జీవితాన్ని నిర్మించుకోవాలనే బలమైన సంకల్పంతో మొదలైనా ఆయన ప్రయాణంలో క్రమశిక్షణ, నమ్మకం, నిజాయితీ అనే విలువలను తన జీవిత మూలసూత్రాలుగా మలుచుకున్నారు. "మన పేరు మన పనిలోనే నిలవాలి" అన్న ఆలోచనే ఆయన ఆశయానికి పునాది అయింది.

### పుట్టినరోజు సందర్భంగా...

మారుమూల గ్రామం నుంచి మొదలుపెట్టి, దేశంలోనే మోస్ట్ ట్రస్ట్ ఫుల్ రియల్ ఎస్టేట్ కంపెనీని అభివృద్ధి చేసిన ఆయన ప్రయాణం ల క్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండే ఆకాశ హర్మ్యాలన్ను నిర్మించడంలో అరుదైన ఘనతను సాధించిన రియల్ ఎస్టేట్ విజనరీ, వాసవి గ్రూప్ ఫౌండర్ & మేనేజింగ్ డైరెక్టర్ యెర్రం విజయ్‌కుమార్ గారికి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. మీ ప్రయాణం ప్రతి రియల్ ఎస్టేట్ వ్యాపారికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

### హైదరాబాద్ స్కైలైన్‌కు కొత్త గుర్తింపు

హైటెక్ సిటీ, నానక్‌రంగూడ, కోంపల్లి, ఉప్పల్, ఎల్బీనగర్ వంటి కీలక ప్రాంతాల్లో వాసవి అట్లాంటిస్, స్కైలా, మెట్రోపోలిస్ వంటి ప్రీమియం ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్ స్కైలైన్‌కు కొత్త రూపు ఇచ్చారు. రెసిడెన్షియల్‌తో పాటు రీటైల్, కమర్షియల్, ఐటీ స్థలాల అభివృద్ధిలోనూ వాసవి గ్రూప్ తనదైన ముద్ర వేసింది. వచ్చే ఐదేళ్లలో 50 మిలియన్ చదరపు అడుగుల రెసిడెన్షియల్, కమర్షియల్ స్థలాలను అభివృద్ధి చేయాలనే భవిష్యత్ లక్ష్యంతో వాసవి గ్రూప్ ముందుకు సాగుతోంది. మారుతున్న నగర అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన నిర్మాణాలతో మరింత విస్తృత స్థాయికి ఎదిగేందుకు కృషి చేస్తుంది. వ్యాపారమే కాకుండా సమాజానికి తిరిగి ఇవ్వాలనే భావనతో వాసవి ఫౌండేషన్ ద్వారా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. లాభంతో పాటు బాధ్యత కూడా ఉండాలనే దృక్పథాన్ని తన సంస్థ సంస్కృతిగా మలిచారు.